నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# సిద్దిపేట

మంగళవారం 3 అక్టోబర్ 2023 | SIDDIPET | పేజీలు : 12
TUESDAY, OCTOBER 3, 2023 | | PAGES




# సిద్దిపేటకు రైలుకూత

## దశాబ్దాల కలను సాకారం చేసిన సీఎం కేసీఆర్

- నేటి నుంచి సిద్దిపేట -కాచిగూడ మధ్య పరుగులు తీయనున్న రైళ్లు
- మధ్యాహ్నం 3గంటలకు ప్రారంభించనున్న మంత్రి హరీశ్‌రావు
- సిద్దిపేట-కాచిగూడ మధ్యన నిత్యం నడవనున్న రెండు రైళ్లు
- సమైక్య రాష్ట్రంలో కాగితాలకే ఈ రైల్వేలైన్ పరిమితం
- సీఎం కేసీఆర్ కృషితో సిద్దిపేట వరకు పూర్తి
- నాలుగు జిల్లాల పరిధిలో 151.36 కిలోమీటర్ల రైల్వేలైన్
- వెంటపడి పూర్తి చేయించిన మంత్రి హరీశ్‌రావు
- రైళ్ల రాకతో మరింత అభివృద్ధి చెందనున్న సిద్దిపేట
- హర్షం వ్యక్తం చేస్తున్న జిల్లా ప్రజలు

మధ్య పేజీల్లో..

**ఇప్పటికే సిద్దిపేట జిల్లా కావడంతో** పాటు గోదావరి జలాలు జిల్లాను ముద్దాడాయి. మెడికల్ కళాశాల సైతం ఏర్పాటైంది. దశాబ్దాలుగా ఎన్నికల నినాదాలుగా మిగిలిన ఈ హామీలన్నింటినీ సీఎం కేసీఆర్ సాకారం చేశారు. ఇవ్వాళ అవన్నీ ప్రజల కండ్ల ముందు కనిపిస్తున్నాయి. సిద్దిపేట ప్రజల దశాబ్దాల రైల్వే కలను సైతం ముఖ్యమంత్రి కేసీఆర్ సాకారం చేశారు. మనోహరాబాద్ నుంచి కొత్తపల్లి వరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా చేపడుతున్న రైల్వేలైన్ పనులు స్వరాష్ట్రంలో వేగంగా కొనసాగుతున్నాయి. ఇప్పటికే గజ్వేల్ వరకు పనులు పూర్తయి రైలుసేవలు ప్రారంభమయ్యాయి. ఇటీవల సిద్దిపేట వరకు రైల్వే లైన్ నిర్మాణం పూర్తయింది. దీంతో నేటి నుంచి సిద్దిపేట–కాచిగూడకు రైలు సేవలు ప్రారంభం కానున్నాయి. మంగళవారం మధ్యాహ్నం 3గంటలకు సిద్దిపేట రైల్వేస్టేషన్‌లో మంత్రి తన్నీరు హరీశ్‌రావు జెండాఊపి రైలును ప్రారంభించనున్నారు. ఇందుకోసం రైల్వే అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. రైలు ప్రయాణం అందుబాటులోకి రానుండడంతో జిల్లా ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.

*– సిద్దిపేట, అక్టోబర్ 2 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)*



దుబ్బాకలో దివంగత ఎమ్మెల్యే రామలింగారెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించి నినాదాలు చేస్తున్న మంత్రి హరీశ్‌రావు, పాల్గొన్న లింగన్న కుటుంబీకులు

- పెన్ను, గన్నుతో పోరాటం చేసిన చరిత్ర రామలింగన్నది
- తెలంగాణ ఉద్యమంలో జోడెడ్లలా పనిచేసినం
- సీఎం కేసీఆర్ స్ఫూర్తితో అలుపెరగని పోరాటం చేశాం
- ఆర్థిక, వైద్యారోగ్యశాఖల మంత్రి తన్నీరు హరీశ్‌రావు
- దుబ్బాకలో దివంగత ఎమ్మెల్యే రామలింగారెడ్డి విగ్రహావిష్కరణ
- హాజరైన మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి

# సోలిపేటది పేగుబంధం

8 లింగన్నది వైవిధ్యాల సమ్మేళనంతో కూడిన జీవితం


